కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 22 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశించారు. మంగళవారం మండలంలోని పరడ, నారెగూడెం, ఈదులూరు, మునుకుంట్ల, కల్మెర, ముత్యాలమ్మ గూడెం, దుగినవెల్లి, ఎరసానిగూడెం, బొల్లేపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు, ఏపీఎం సైదులు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, నాయకులు పెద్ది సుక్క య్య, ఐతగోని నారాయణ, చింత వెంకటనర్సయ్య, రెడ్డిపల్లి సాగర్, నర్సింహారెడ్డి, మల్లేశ్, సుధీర్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● కలెక్టరేట్ ఎదుట బీసీ విద్యార్థుల ధర్నా

నల్లగొండ, అక్టోబర్ 22 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటర్ నుంచి ఇంజినీరింగ్ వరకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్ షిప్స్ సుమారు 3వేల కోట్లు బకాయి ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం వాటిని విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలను ఏడాదికి రూ.20వేలు ఇవ్వాలని, ఇంటర్ విద్యార్థుల మెస్ చార్జీలు రూ.3వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొలగోని వెంకటేశ్ గౌడ్, రాజ్యాధికార సమితి అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, నాయకులు పగిడి జీడయ్య, జక్క నాగేశ్వర్‌రావు, రవికుమార్, బచ్చనబోయిన సాయికుమార్, విజయ్‌కుమార్, రాజు, తరుణ్, మహేశ్, మణికంఠ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, అక్టోబర్ 22: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ ఎస్‌వీ కన్వెన్షన్‌లో వాచ్‌మన్‌గా జొన్నపాల ముత్తయ్య(45) పని చేస్తున్నాడు. మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అప్పులు ఎక్కువ కావడంతో తాగుడుకు బానిసై అతను ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

రంగారెడ్డిగూడేన్ని సందర్శించిన శిక్షణ అధికారులు

పెద్దఅడిశర్లపల్లి, అక్టోబర్ 22 : ఆల్ ఇండియా సివిల్స్‌కు ఎంపికై శిక్షణ పొందుతున్న ఐదుగురు అధికారుల బృందం మంగళవారం మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఉపాధిహామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎంపీడీఓ చంద్రమౌళి, ఏపీఓ శ్రీనివాస్ గ్రామపంచాయతీలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై వారికి వివరించారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు అభిరంజన్, పాయాల్ మీనా, రష్మీ, కునాల్ గురురాణీ, అసిలోశేసాటి పాల్గొన్నారు.

DON BOSCO COLLEGE OF EDUCATION
(Recognised by NCTE, Affiliated to Mahatma Gandhi University, Nalgonda)
Akkalai Gudem, Don Bosco Nagar, SLBC, Nalgonda - 508004 (TS), Cell: 9490240040

B.Ed. SPOT ADMISSIONS 2024-2025

The following candidates are not reported in the college as per given schedule time by the convener i.e. 17-10-2024. if they fail to report the college on are before 24-10-2024 their admission is treated as cancelled and the same may be filled under spot admission as per merit.

List of Not reported students.

S.No	RANK	H.T.No.	NAME	Methodology	Category	Details of Allotment
1	19166	2415302421	Beemanapally Poornima	Mathematics	BC-B	REG_BCC_OU_GEN
2	15102	2415407092	Anagondi Mounika	Physical Science	SC	REG_BCA_UNR_GEN
3	9385	2425601182	Bongarla Kiran	Social Studies	SC	REG_OPEN_OU_GEN_PHO
4	15152	2425101630	Thaneeru Sai	Social Studies	BC-A	REG_BCA_OU_GEN
5	23659	2415302812	Kurakula Pavani	Social Studies	BC-D	REG_BCE_OU_GEN
6	25160	2425501133	Chinthakayala Narsimha	Social Studies	BC-D	REG_BCB_OU_GEN

Note: Spot admissions will be made on 25-10-2024 between 10:00 am to 5:00 pm. Eligible candidates may attend the college with all original Certificates along with prescribed fee of Govt. of Telangana Contact No's: 94902 40040, 83096 73488.

Sd/- Principal

SANJEEVANI COLLEGE OF EDUCATION (B.Ed.)
(Recognized by NCTE, Affiliated to Mahatma Gandhi University)
KONDAMALLEPALLY (Vill&mdl), NALGONDA DIST. TELANGANA.
Contact number.9553785835, 8074838015

B.Ed. SPOT ADMISSIONS 2024-2025

The following candidates who took admission in our college through TS Ed cet - 2024 counseling. Have not yet reported for admission, they are required to report on or before 29-10-2024 by 4PM otherwise their seats will be treated as cancelled.
Note: Spot Admissions will be conducted on 30-10-2024 by 10:00 AM

S.No.	RANK	H.T.No.	NAME	Methodology	Alloted Category
01	3000	2415302720	Nenavath Anitha	Biological Science	REG_OPEN_UNR_GEN
02	27537	2415302793	Thotapally Jyothi	Biological Science	REG_BCB_OU_GEN
03	12171	2425106123	Pakala Biksham	Mathematics	REG_BCD_OU_GEN
04	193	2425109118	Gummadavally Venkatesh	Social Studies	REG_OPEN_UNR_GEN
05	27369	2415501111	Meriga Shailaja	Social Studies	REG_BCD_OU_FEMALE

Note: All vacancies will be filled (not filled in counseling seats also) through spot admission as per the guideline issued by the CONVENOR-Edcet-2024 spot admission at the college premises on 30/10/2024 between 10:00 AM to 5 PM Candidates who are qualified in TS-Edcet 2024 to attend the Spot admission along with all original certificates prescribed fee.

Sd/- Principal

ENRICH CHRISTIAN COLLEGE OF EDUCATION
Marriguda (V&M), Nalgonda (Dist)-508245,
Cell: 9550914141, 7702253070, 7893398384

SPOT ADMISSIONS FOR B.Ed-TS EDCET-2024.

The following candidates who took admission in our college in the final phase (Spl.round) through TS Edcet-2024 counseling. Have not yet reported for Admission, they are required to report on 28/10/2024 by 04:00 PM otherwise their seats will he treated as cancelled.
Note: Spot Admission will be conducted on 29/10/2024 by 10:00 am.

S.No	RANK	H.T.No.	NAME	CAT	GEN	ACRS	METHODOLOGY
1	15933	2415902131	Settipogu Krishnaveni	SC	F	Bio	B.Ed(Bio-Science)
2	17266	2425302106	Eeda Dhanamma	SC	F	Bio	B.Ed(Bio-Science)
3	22457	2425501127	Ramavath Parvathi	ST	F	Bio	B.Ed(Bio-Science)
4	23238	2425301855	Dontharaboina Srividya	BC-B	F	Bio	B.Ed(Bio-Science)
5	23256	2415902066	Somanaboina Navya	BC-D	F	Bio	B.Ed(Bio-Science)
6	23537	2425601111	Nallagonda Madhavi	ST	F	Bio	B.Ed(Bio-Science)
7	24830	2425301012	Pagudoju Poojitha	BC-B	F	Bio	B.Ed(Bio-Science)
8	13173	2415111561	Pula Laxmi	BC-D	F	Maths	B.Ed (Maths)
9	10815	2425501142	Veeramalla Krishna	BC-B	M	Social	B.Ed(Social-Science)
10	22687	2425307068	B Mani Jyothi	BC-B	F	Social	B.Ed(Social-Science)
11	24032	2425702111	Sodi Narsimharao	ST	M	Social	B.Ed(Social-Science)
12	27084	2415701002	Damavarapu Nandini	SC	F	Social	B.Ed(Social-Science)
13	27715	2416004041	Pega Rajamani	SC	F	Social	B.Ed(Social-Science)
14	27754	2415304043	Jeedimadla Shiva Krishna	SC	M	Social	B.Ed(Social-Science)
15	27815	2416601137	Choulam Priyanka	ST	F	Social	B.Ed(Social-Science)

Note: All vacancies will be filled through spot Admission as per the Guidelines issued by the CONVENOR ED-CET-2024 admission on 29/10/2024 Between 10.00 AM to 5.00 PM bring all original certificates to attend at the college office with prescribed fee of Government of Telangana

Sd/- Principal Sd/- Secretary

రెండు కులాల మధ్య తొలగిన అడ్డుగోడ

● హైకోర్టు ఆదేశాలతో కూల్చి వేసిన అధికారులు

జేత్యాతండాలో రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను కూల్చి వేస్తున్న అధికారులు

మిర్యాలగూడ రూరల్,అక్టోబర్31 : మండలంలోని జేత్యాతండా గ్రామంలో రెండు కులాల మధ్యం భేదాభిప్రాయాలు రావడంతో ఆరు నెలల క్రితం రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. జేత్యాతండా గ్రామంలో గిరిజన కాలనీ నుంచి బీసీ కాలనీకి రోడ్డు ఉంది. అదే రోడ్డును గత సర్పంచ్ సీసీగా మార్చి అభివృద్ధి చేశారు. అయితే సదరు రోడ్డు మీది నుంచి బీసీలు నడవద్దని గిరిజనులు ఆరు నెలల క్రితం రోడ్డుకు అడ్డంగా గోడ కట్టారు. బీసీ కాలనీకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గం లేక పోవడంతో కాలనీ వాసులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా సమస్య పరిష్కారం కాక పోవడంతో బీసీ కాలనీ వాసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయమై విచారణ చేపట్టిన కోర్టు గోడను కూల్చి వేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. సదరు గోడను కూల్చివేయాలని కలెక్టర్ మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌ను ఆదేశించారు. సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎస్పీ సత్యనారాయణరాజు, డీఎల్‌పీఓ రాఘవరావు పోలీసులతో కలిసి గ్రామానికి వెళ్లి గోడ కూల్చేందుకు యత్నించారు. అయితే కొందరు గిరిజన మహిళలు అధికారులను అడ్డుకున్నారు. గోడ కూల్చితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ పురుగుల మందు డబ్బాలు పట్టుకొని గోడవద్ద బైఠాయించారు. అధికారులు గిరిజనులకు నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు. జేసీబీ సాయంతో గోడను కూల్చి వేశారు. ఒకే గ్రామంలో రెండు కులాల మధ్య అడ్డుగా ఉన్న గోడ కూలిపోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శేషగిరి శర్మ, సీఐ వీరబాబు, ఎస్ఐ లోకేశ్, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

● ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి

నకిరేకల్, అక్టోబర్ 22 : పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి సూచించారు. మంగళవారం నకిరేకల్‌లోని పట్టణంలోని వెంకటకృష్ణ కాటన్ ఇండస్ట్రీలో ఏర్పాటు చేసిన సీసీ కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి మద్దతు ధర క్వింటాకు రూ.7500 పొందాలన్నారు. ఆమె వెంట తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, మార్కెట్ ఇన్‌చార్జి కిషన్ బహద్దూర్ ఉన్నారు.

అప్పాజీపేటలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థలం పరిశీలన

నల్లగొండ రూరల్ : బీసీ రెసిడెన్షియల్ పాఠశాల కోసం మండలంలోని అప్పాజీపేటలో మంగళవారం ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి స్థలాన్ని పరిశీలించారు. తాసీల్దార్ శ్రీనివాస్, మాజీసర్పంచ్ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

పరిశోధనా నైపుణ్యాలు పెంచుకోవాలి

● ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ హుస్సేన్, అధ్యాపకులు

రామగిరి, అక్టోబర్ 22: అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12 నుంచి 21 వరకు నిర్వహించే రీసెర్చ్ మెథాడాలజీ శిక్షణ కార్యక్రమ కరపత్రాలను మంగళవారం ఆయన వర్సిటీలో ఆవిష్కరించారు. శిక్షణ కోఆర్డినేటర్ అల్వాల రవి మాట్లాడుతూ శిక్షణ కోసం నవంబర్ 21లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మారం వెంకటరమణారెడ్డి, మిర్యాల రమేశ్‌కుమార్, శ్రీలక్ష్మి, లక్ష్మీప్రభ, సురేశ్‌రెడ్డి, సబినాహెరాల్డ్, ప్రవళ్లిక, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

మిర్యాలగూడ, అక్టోబర్ 22 : దామరచర్ల మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన రైతు గ్రామ శివారులో మూడు ఎకరాల వరి పొలానికి వైరస్ సోకడంతో మిర్యాలగూడలోని సాగర్‌రోడ్డులో ఉన్న హనుమాన్ ఫర్టిలైజర్‌షాపును ఆశ్రయించగా రూ.15వేల విలువైన పురుగుల మందులు ఇచ్చారు. దానిని పొలంలో పిచికారీ చేయగా మరింత నష్టం జరింగిందని, తమకు పరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం షాపు ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ విషయంపై ఏఓ సైదానాయక్‌ను వివరణ కోరగా రైతు నుంచి ఫిర్యాదు అందిందని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

● సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ, అక్టోబర్ 22: మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 10 మండలాల రైతులు తాము పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 22 పత్తి జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పొడవైన పత్తి పింజ రకానికి క్వింటాకు రూ.7,521, మధ్యస్థ పింజ రకానికి రూ.7,121 అందిస్తున్నదని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోస పోకుండా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు.

26న రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ

హాలియా, అక్టోబర్ 22 : ఈ నెల 26న త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో చలకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన కుమారులు గుండెబోయిన కోటేశ్ యాదవ్, నగేశ్ యాదవ్ కోరారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1994లో రామ్మూర్తి యాదవ్ చలకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జంగ కృష్ణమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గ నాయకులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

వారి వెంట రావుల శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.

24న మాదిగల సమ్మేళనం

పెద్దవూర, అక్టోబర్ 22 : ఈ నెల 24న మండల కేంద్రంలో నిర్వహించే మాదిగల సమ్మేళనానికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు బుడిగపాక లక్ష్మయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కలకొండ పరమేశ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన కోరారు. మాదిగల సమ్మేళనాల పేరుతో ప్రతి నియోజకవర్గంలో మాదిగలను చైతన్య పరుస్తూ 12 శాతం రిజర్వేషన్లు కోసం డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బొనిగ విద్యాసాగర్, జిల్లా ఏడుకొండలు, చాట్ల శ్రీను, ఎర్ర చంద్రయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్ర అన్యాయం

నిడమనూరు, అక్టోబర్ 22 : ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం చేసే ఈడబ్ల్యూఎస్, జీఓ 29ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జన్నపాల రమేశ్, వెంకటయ్య, కుంచం శంకర్, బాలు పాల్గొన్నారు.

ఆటోను కారు ఢీకొని ముగ్గురికి గాయాలు

నిడమనూరు, అక్టోబర్ 22 : కూలీలతో వెళ్తున్న ఆటోను కారు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలైన ఘటన మండలంలోని శాఖాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం జరిగింది. పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు హాలియా కూలి పనికి ఆటోలో హాలియాకు బయల్దేరారు. శాఖాపురం క్రాస్ రోడ్డు వద్ద ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న తవడోజు సామమ్మ, కాట్నం జ్యోతి, ఠాకూర్ శైలజకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరు మహిళలు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

శాలిగౌరారం, అక్టోబర్ 22 : మండలంలోని బైరవునిబండ గ్రామానికి చెందిన పులిగిళ్ల కాశయ్యకు చెందిన ఎద్దు మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. కాడెడ్లను మేత కోసం వదిలిపెట్టగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేత మేస్తున్న క్రమంలో ఎద్దు విద్యుత్ తీగలను తాకడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు.

ఉద్యోగం ఇష్టంలేక.. ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

నల్లగొండ సిటీ, అక్టోబరు 22 : ఉద్యోగం చేయడం ఇష్టం లేక ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం రాత్రి కనగల్ మండలం జీ. ఎడవల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నీల కంఠం వెంకటేశ్ ఆర్టీసీలో డ్రైవర్‌గా పని చేసేవాడు. 2018లో వలంటరీ రిటైర్మెంట్ తీసుకొని తన కొడుకు నీలకంఠం చక్రధర్ (26)కు ఉద్యోగం ఇప్పించాడు. చక్రధర్ యాదగిగుట్ట డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్నాడు. తనకు ఉద్యోగం చేయడం ఇష్టంలేదని అనేకమార్లు చెప్పినా తల్లిదండ్రులు మందలించారు. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంట్లోంచి బయటికి వెళ్లిన చక్రధర్ రాత్రి వరకు రాకపోవడంతో అతడి కోసం వెతకడం ప్రారంభించారు. తమ పొలం వద్దకు వెళ్లి చూడగా కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని తాగి మృతి చెంది ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి కేసు నమోదు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభించాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి, పక్కన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, అక్టోబర్ 22: జిల్లా వ్యాప్తంగా ప్రతిపాదిత ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ బుధవారం సాయంత్రంలోగా ప్రారంభించాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తాసీల్దార్లు ఇతర జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 17 శాతంలోపు తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అన్ని కేంద్రాల్లో టార్పాలిన్లు, తూకం కొలిచే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎల్ఆర్ఎస్‌లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో శనివారంలోపు దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. రోడ్డు భద్రతా సమావేశాన్ని మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర, ఇతర రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల వల్ల గుంతలు పడ్డ ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆర్‌అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ రెడ్డి, ఆర్టీఓ లావణ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి : చిన్నఅడిశర్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి/పెద్ద అడిశర్లపల్లి, అక్టోబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. మంగళవారం కొండమల్లేపల్లి మండంలోని చిన్నఅడిశర్లపల్లి సమీపంలో, పెద్దఅడిశర్లపల్లి మండలం అంగడిపేట స్టేజీవద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ బాలరాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణాధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఏఓ పత్యనాయక్, సీఈఓ పల్లా తిర్పత్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల వెంకన్న, పీఏపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మణిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎల్లయ్య, ఏఓ పాండు పాల్గొన్నారు. ఏకేబీఆర్ లిఫ్టు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ, డిండి, మల్లేపల్లి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు చెందిన 116 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బాలూనాయక్ దేవరకొండలోని తన క్యాంపు కార్యాలయంలో అందించారు. 224 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ చైర్మన్ జమునా మాధవరెడ్డి, తాసీల్దార్లు సంతోశ్‌కిరణ్, శ్రీనివాసులు, పీఏసీఎస్ చైర్మన్లు వేణాధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, జాలె నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, జాన్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

సాగర్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో

● 4 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

నందికొండ, అక్టోబర్ 22 : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి 80,362 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండడంతో మంగళవారం డ్యాం 4 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 31,836 క్యూసెక్కుల నీటిని స్పిల్‌వే మీదుగా దిగువకు విడుదల చేస్తున్నారు. దాంతో పాటు ఎడమ కాల్వ ద్వారా 6,173 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 10,040, జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,513, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, వరద కాల్వ ద్వారా 400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్ట 590(312.50 టీఎంసీలు) అడుగులు కాగా ప్రస్తుతం 588.70 అడుగుల నీరు నిల్వ ఉంది.

కొడుకులు ఆదరించడం లేదని సబ్ కలెక్టర్‌కు తల్లి ఫిర్యాదు

దామరచర్ల, అక్టోబర్ 22 : వృద్ధాప్యంలో ఉన్న తనను కొడుకులు ఆదరించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నానని మండలంలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన చౌడోజు లక్ష్మమ్మ మంగళవారం మిర్యాలగూడ